విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 25, జూలై 2024

నెమకల్లు స్పాంజ్ ఐరన్ పరిశ్రమలపై చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం

- ▶▶పొల్యూషన్ నియంత్రించేది ఎవరు
- ▶▶రైతుల పంట పొలాలను కాపాడేదెవరు..
- ▶▶ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి
- ▶▶సీపీఐ తాలూకా సహాయక కార్యదర్శి గురుస్వామి
- ▶▶సీపీఐ తాలూకా కార్యవర్గ సభ్యులు కోట్రేష్

విశాలాంధ్ర–బొమ్మనహాల్: ఫ్యాక్టరీల కారణంగా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడంలో అధికారులు పూర్తిగా విఫల మయ్యారని రాయదుర్గం తాలూకా సీపీఐ కార్యవర్గ సభ్యులు కోటేష్, ఏపీ రైతుసంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, గురుస్వామిలు విమర్శించారు.బుధవారం మండల కేంద్రమైన బొమ్మనహాళ్‌లో రైతులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేముకలు గ్రామంలోని స్పాంజ్ పరిశ్రమల నుండి వెలువడుతున్న దుమ్ము, దూళి,కాలుష్యంతో పంటపొలాలు పూర్తిగా దెబ్బతినడం, వృద్ధులకు, పిల్లలకు వ్యాధులు చర్మవ్యాధులు రావడం, పశువులు తినే గడ్డి కూడా దుమ్ము ధూళితో నిండుకోవడం పలు సమస్యల పైన దాదాపు ఫ్యాక్టరీలు ఏర్పడిన 20 ఏళ్లుగా అక్కడి రైతులు గ్రామస్తులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై సీపీఐ, ఏపీ రైతు సంఘంగా దాదాపు 40 రోజుల నుంచి బొమ్మనహాళ్ తహసీల్దారు, ఆర్డీవోలకు 200 మంది రైతులు అర్జీలు అందించిన విచారణ లేదు. పొల్యూషన్ అధికారికి 205 అర్జీలు ఇచ్చిన కనీసం విచారణ చేసిన దాకలు లేవు, అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నెమకల్లు గ్రామాల రైతులతో ధర్నా నిర్వహించి ఫ్యాక్టరీల కాలుష్యంపై సమస్యలు వివరించిన అనంతరం స్పందించిన కలెక్టర్ అనంతరం అక్కడ స్థానిక ఎమ్మార్వోని పరిశీలనకు పంపిస్తే అక్కడ పూర్తిస్థాయిలో విచారణ చేసిన తహసీల్దార్ ఇక్కడ పూర్తిగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిపైన కచ్చితంగా ఫ్యాక్టరీ యాజమాన్యం బాధ్యత తీసుకొని రైతులకు ఏ మోతాదులో నష్టపోతున్నారు. దానికి తగ్గట్టుగా వారికి నష్టపరిహారాన్ని లేదా గ్రామానికి అభివృద్ధికి తోడ్పడుతూ రైతు పంట పొలాలను కాలుష్యాన్ని నివారించడంలో కీలకపాత్ర పరిశ్రమలు యాజమాన్యం పోషించాలని తెలియజేసినప్పటికీ స్పంజ్ ఐరన్ పరిశ్రమల యాజమాన్యాల మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులు ఎన్ని ఉద్యమాలు చేసినా మేము మాత్రం స్పందించమంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు కాలుష్యాన్ని నివారించి రైతుల పంట పొలాలను కాపాడేపద్ధతిలో ముందుకెళ్తూ ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి రైతు కూడా ఒక కంపెనీ నుంచి రూ.15 వేల నుంచి 30 వేల వరకు నష్ట పరిహారాన్ని అందించే దిశగా అధికారులు ముందుకు వెళ్లాలని ఏపీ రైతుసంఘం సీపీఐ నాయకులుగా డిమాండ్ చేశారు. నెమకల్లు స్పాంజ్ ఐరన్ పరిశ్రమలపై తొందర్లో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తాం విజయవాడ పొల్యూషన్ డిపార్ట్మెంట్ కూడా సమాచార తెలియజేసి తక్షణ చర్యలకు కూడా డిమాండ్ చేస్తాం లేనిపక్షంలో ఢిల్లీ (ఎన్‌జిటి) నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పొల్యూషన్ కార్యాలయం కి నెమకల్లు పరిశ్రమలపై చర్యలకి సమాచారం తెలియజేస్తాం. రైతులకు న్యాయం జరిగేంతవరకు కూడా ఉద్యమాలు కొనసాగుతాయి అన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం సిపిఐ నాయకులు నర్సింహులు, ప్రశాంత్, నేమకల్లు గ్రామాల రైతులు మల్లప్ప, వాసికేరి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పునఃప్రారంభించాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో భారీ ధర్నా..ముందు బైఠాయింపు

విశాలాంధ్ర–రాయదుర్గం టౌన్: పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు బయట నుంచి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గసభ్యుడుహనుమంతరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీహాస్టల్ విద్యార్థులసమస్యలు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువుతున్నటువంటి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పునఃప్రారంభించాలన్నారు. జిల్లాలో చాలా హాస్టల్లో పాత బడిన బాంగ్లాలో నిర్వహిస్తున్నా వాటికి నూతన భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మెనూ విపరీతంగా పెంచారు కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచలేదని తక్షణమే మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా హాస్టల్లో మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు .హాస్టల్లో కనీసం లైట్లు, ఫ్యాన్లు లేవన్నారు. బాత్రూంలో టాయిలెట్స్ క్లీన్ చేయడానికి వార్డెన్లు తమ సొంతడబ్బులతో ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అనంతపురం జిల్లావ్యాప్తంగా జనవరి నుంచి మెస్ బిల్లులు హాస్టళ్లకు అందలేదన్నారు.కాస్మోటిక్‌చార్జీలు నవంబర్ నెల నుంచి ఇప్పటి దాకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందలేదని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు ట్యూటర్లుగా ఉంటున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఏడాదిగా వారికి ఇస్తున్న జీతాలు చెల్లించలేదని తక్షణమే ట్యూటర్లుగా ఉంటున్న హాస్టళ్లకు జీతాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వందలాది మంది విద్యార్థులతో అరగంట పాటు బైఠాయించి సమస్యలు తీర్చాలంటూ విద్యార్థిని విద్యార్థులు, నాయకులు నినాదాలు చేస్తున్నప్పటికీ ఏఐఎస్ఎఫ్ నాయకులు తహసీల్దారుతో వాదనకుదిగారు. ఈ సందర్భంగా వారు సమస్యలతోకూడిన వినతిపత్రాన్ని విద్యార్థులతో కలసి తహసీల్దార్‌కు అందజేశారు.ఈసందర్భంగా తహసీల్దార్ చిట్టిబాబు మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి సత్వరమే పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిషేక్, కార్తీక్, అభి, విజయేంద్ర,గాని, భరత్ మనోజ్, మహేంద్ర ,విటల్ వందలాది మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగం పై వార్డు సభ్యుల ఆగ్రహం..పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సమావేశం బుధవారం సర్పంచు లలిత అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే గ్రామ పంచాయతీకి సంబంధించిన ఖర్చులు బిల్లులు ఆమోదానికి తీర్మానం ప్రవేశపెట్టారు.అయితే ఇందులో ప్రధానంగా ఉరవకొండలో జరిగిన గవి మఠం చంద్రమౌళేశ్వర స్వామి రథోత్సవానికి సంబంధించి రూ.4.23 లక్షలు ఖర్చు అయిందని. అలాగే పట్టణంలో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు ఏర్పాటుకు రూ. 3.50 లక్షలు ఖర్చు అయినట్లు బిల్లులు ఆమోదానికి ప్రవేశ పెట్టారు.అయితే దీనిపై వార్డుసభ్యులు నిరంజన్‌గౌడ్, రామాంజనేయులు,వేల్పుల వాసు, ప్రభాకర్,రవి,మాధవి, పద్మావతి,ముస్కెన్ సాహెబ్, తదితరులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రథోత్సవానికి సంబంధించి ఖర్చు ఏకంగా రూ.4 లక్షలు పైబడి చూపించారని దేనికోసం అంత ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. పట్టణంలో ఐమాక్స్ ఏర్పాటుకు రూ.2.70 లక్షల రూపాయలకు టెండర్ పిలవడం జరిగిందని అలాంటప్పుడు రూ, 3.50లక్షలు ఖర్చయినట్లు బిల్లులు ఆమోదానికి ఎలా పెడతారని ప్రశ్నించారు. వీటన్నింటినీ వ్యతిరేకిస్తున్నామని వీటిని తాము ఆమోదించేది లేదని తెలిపారు. పాలక పక్షం సభ్యులు పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు. అనంతరం వార్డు సభ్యులు పంచాయతీ కార్యాలయం ముందు నిధులు దుర్వినియానికి సంబంధించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ వార్డు సభ్యులు నిరంజన్ గాడు మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా పంచాయతీ సమావేశాలు నిర్వహించకుండా వాయిదా వేస్తూ వచ్చారని ప్రస్తుతం బిల్లులు ఆమోదించుకోవడానికి సమావేశం ఏర్పాటు చేశారని వారు ఆరోపించారు. ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని నిధులు దుర్వినియోగంపై తాము జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. పంచాయతీలో జరిగిన అన్ని అక్రమాలపై కూడా జిల్లా పంచాయతీ అధికారి సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. నిధులు దుర్వినియోగం సంబంధించి బాధ్యులైన సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలని దీనికి సహకరించిన అధికారులపై కూడా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయండి

విశాలాంధ్ర–తాడిపత్రి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య, ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని తాడిపత్రి మండలం రంగప్ప కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువుకు నిదర్శనమైన అనంతపురం జిల్లాలో ఉపాధి హామీ పథకం అనేది పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు ఒక వరం లాంటిది. అలాంటి పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారుస్తూ వస్తున్నాయి. నూతన ప్రభుత్వమైన ఈఉపాధి హామీ పథకాన్ని పేద కుటుంబాలు వలసలు వెళ్లకుండా ప్రతి గ్రామంలోను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తోంది. ప్రతి గ్రామంలోనూ ప్రతిపేద కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజువారి వేతనంపెరుగుతున్న నిత్యవసరాల దృష్ట్యా రూ.600లు కనీస వేత నం ఇవ్వాలన్నారు. కోనేరు రం గారావు భూ కమిటీ సిఫారసు మేరకు ప్రతి భూమిలేని నిరుపేద కుటుంబానికి హెక్టారు ప్రకారంగా భూమి పంపిణీ చేయాలని, మండలంలోని పేదలకు ఇండ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వీటి. రామాంజనేయులు, నియోజకవర్గ అధ్యక్షులు నారాయణ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగ రంగయ్య పాల్గొన్నారు.

26న పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: అనంతపురం పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 26న (24) 7.ఏ ఐ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామ కాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 202-24 సం.లో ఏదైనా డిగ్రీ, బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్స్ నియామకాలకు ప్రాంగణ నియామకాలు, రాత, ముఖాముఖీ ఇంటర్వ్యూలో ప్రతిభవంతులను ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. ఎంపికైన అభ్యర్థులను బెంగళూరులో ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్స్‌గా నియమిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలకు తమ సర్టిఫికెట్స్ జిరాక్స్, రెజ్యూముతో హాజరు కావాలని ప్రాంగణ నియామక అధికారి డా.భాను కిరణ్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, సూచించారు.

384 టెట్రా పాకెట్లు స్వాధీనం–ఒకరి అరెస్టు

అనంతపురం బ్యూరో–విశాలాంధ్ర: జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాలతో యల్లనూరు పోలీసులు కర్నాటక మద్యంపై దాడులు నిర్వహించారు. పుట్లూరు సీఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో యల్లనూరు పోలీసులు చింతకాయమందకి చెందిన నిమ్మకాయల రామాంజి నేయులును అరెస్టు చేశారు.

రాబడిన పక్కా సమాచారంతో గ్రామంలోని ఓవామిదొడ్డిలో దాచిన కర్నాటక మద్యంకు సంబంధించిన 384 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. కర్నాటకలోని బాగేపల్లి నుండీ అక్రమంగా తరలించి గ్రామంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది.

ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం: అనంతపురం నగరంలోని పాత ఆర్డీవో కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్ మరియు జేఎన్టియు కళాశాల గోడౌన్లను కలెక్టర్ డా.వినోద్‌కుమార్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఈవీఎం గోడౌన్‌లో అంతర్భాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం కలశాలలో ఏర్పాటు చేసే గోడౌన్‌లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో జి.రామకృష్ణారెడ్డి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, డీటీ దివాకర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

విశాలాంధ్ర–బొమ్మనహాల్: ప్రతిగ్రామంలో మొక్కలు నాటి అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించడం సామాజిక బాధ్యతని తెలుగురైతురాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎస్పీ నాగరాజులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బొమ్మనహాళ్ లోని టీడీపీ నాయకుడు పయ్యావుల అనిల్ అధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో మొక్కలు నాటారు. రాబోయే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలన్నారు. ప్రతీమొక్క వృక్షంగా ఎదిగే వరకు కాపాడే బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. విద్యార్థుల సహకారంతో అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, కోసంప్రధానోపాధ్యాయులు రాజుకుమార్,ఏపీఓ రమేష్, ఈసీ రాజేష్ కూమార్, టెక్నికల్ అసిస్టెంట్ బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే కుటుంబానికి రెండు పెన్షన్లు



విశాలాంధ్ర–బొమ్మనహాల్: మండల పరిధిలోని శ్రీధరఘట్టలో మాజీ వాలంటరీ నిఖిల తన కుటుంబానికి 2 పింఛన్లు మంజూరు చేయించుకుందని తెలుగుదేశం పార్టీ యూత్ ఆరోపించారు.వైసీపీ ప్రభుత్వంలో వాలంటరీగా ఉన్న నిఖిల తన తల్లిదం డ్రులు ఇద్దరికీ పింఛన్లు తిసుకున్నారని ఈఓపీఆర్డీ దాస్‌కు విన్నతిపత్రం అందించారు. కమలమ్మ, మల్లికార్జున దంపతులు ఇద్దరికి అక్రమంగా 2021 పింఛన్లు తిసుకుంటున్నారని తెలిపారు. వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఇలాంటి అక్రమ పింఛన్లు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రవి, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

శిక్షా సప్తాహ్ లో బొమ్మనహల్ ముందుండాలి

విశాలాంధ్ర–బొమ్మనహాల్: ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వాహిస్తున్నా శిక్షా సప్తాహ్ కార్యక్రమం జిల్లాలోని బొమ్మనహాల్ మండలం ముందుండాలని మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున అన్నారు. మండలంలోని గోవిందవాడలో హైస్కూల్లో బుధవారం జరగిన శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడోరోజు క్రీడలు నిర్వహించారు. కబడ్డి, ఖోఖో, తదితర క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు బలోపేతంతోపాటు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. శిక్ష సప్తాహ్ కార్యక్రమం జిల్లాలోని బొమ్మనహాల్ మొదటి స్థానంలో ఉండాలని అన్నారు.

ప్రతి ఉద్యోగి మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలి–జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం: ప్రతిఉద్యోగి మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ ఆవరణంలో హరిత అనంతలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కల పెంపకం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా మొక్కలు నాటి నీరుపోశారు. అనంతరం కలెక్టరేట్ ఉద్యోగులందరితో మొక్కలు నాటించారు. ఈసందర్భంగా కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులందరితో ప్రతినిత్యం మొక్కలకు నీరు పోస్తామని, అవి పెరిగి పెద్దయి మహా వృక్షాలు అయ్యేదాకా కాపాడుతామని, మొక్కల పెంపకం బాధ్యతగా చేపడతామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. దత్తత తీసుకున్న ప్రతిఒక్కరూ మొక్కలకు రోజు నీరు పోసి ఫోటో ఆన్లైన్ యాప్ లో అప్లోడ్ చేయాలని, ఎవరి చెట్లకు వారే బాధ్యత వహించాలన్నారు. హరిత అనంత కార్యక్రమం వర్ధిల్లాలని, మొక్కల పెంపకం పెద్దఎత్తున కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో జి.రామకృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో అంజన్‌బాబు, ట్రెజరీ డీడీ సరళ కుమారి, డీఎస్ఓ శోభారాణి, డీపీఎం ఆనంద్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, హార్టికల్చర్ ఏడీ లక్ష్మీప్రసన్న, కలెక్టరేట్ ఆయా సెక్షన్ల డిప్యూటీ తహసీల్దార్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి... భవిష్యత్తును కాపాడుకోండి–ఆర్డీవో రాణిసుష్మిత

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా,మీ భవిష్యత్తును కాపాడుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారిణి రాణి సుష్మిత విద్యార్థులను ఉద్దేశించి హిత బోధ చేశారు.బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చెడు వ్యసనాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ముఖ్యంగావిద్యార్థిని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తు భవిష్యత్తరాలను కాపాడుకోవాలని, వాటివల్ల కలిగే నష్టాలు కులంకుశంగా వివరించారు. భారతదేశంలో ఇలాంటి కల్చర్ ఉండేది కాదని ఇతర దేశాల సాంస్కృతికి ఆకర్షితులై చెడు వ్యసనాలకు బానిసలవడం సమంజసం కాదన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, గురువులు అడుగుజాడల్లో నడిచి మంచి భవిష్యత్తును తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ హరినాథ్ బాబు, ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహాలకు నూతన భవనాలు నిర్మించాలి- ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర–జెఎన్టియుఏ: శిథిలావస్థలోని వసతిగృహాలు పునర్నిర్మానం చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యురాలు సాయి స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి,సహాయ కార్యదర్శి వెంకటనాయక్‌లు పేర్కొన్నారు. గురువారం గుంతకల్ నియోజకవర్గం గుత్తిలోని బీసీ బాలికల వసతి గృహంలో ఉన్న బీసీ, ఎస్సీ హాస్టల్‌లను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శన చేసి వారి సమస్యలును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థు లకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టల్లో పాతబడిన బాంగ్లాలో నిర్వహిస్తున్నారు. వాటికి నూతన భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మెనూ ఏమో విపరీతంగా పెంచారు కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచలేదని తక్షణమే మెస్‌ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతజిల్లాలో హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు హాస్టల్లో కనీసం లైట్లు పోయిన ఫ్యాన్లు లేకపోయినా బాత్రూంలో టాయిలెట్స్ క్లీన్ చేయడానికి అయినా వార్డెన్లు తమ సొంతడబ్బులతో ఖర్చు చేస్తున్నారని తెలిపారు.అనంత జిల్లాలో జనవరి నుంచి మెస్ బిల్లులు హాస్టళ్లకు అందలేదన్నారు కాస్మోటిక్ చార్జీలు గత నవంబర్ నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందలేదని పేర్కొన్నారు హాస్టల్ విద్యార్థులకు ట్యూటర్లుగా ఉంటున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒక సంవత్సరం నుంచి వారికి ఇస్తున్నటువంటి జీతాలు చెల్లించలేదని తక్షణమే ట్యూటర్లుగా ఉంటున్న హాస్టళ్లకు జీతాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు ప్రతి నియోజకవర్గంలో హాస్టల్ విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ఆగస్టు 6న కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర–ఉరవకొండ: మండల కేంద్రమైన విడపనకల్లులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మహిళలు ఖాళీబిందెలతో రోడ్డుకి ఆందోళన చేపట్టారు. విడపనకల్లులో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని సమస్యను పరి ష్కరించాలని ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నీటి సమస్య మాత్రం పరిష్కారం కాలేదని మహిళలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆందోళనకు నాయకత్వం వహించిన సీపీఐ జిల్లా నాయకులు చెన్న రాయుడు మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే విడపనకల్లులో నీటిసమస్య ఏర్పడిందని ఆరోపిం చారు. కొన్నిరోజులుగా ప్రజలు తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ అధి కారులు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. నీటి సమస్యను పరిష్కరించే అంతవరకు కూడా ఆందోళన విరమించబోమని బళ్లారి-అనంతపురం రోడ్డుపై బైఠాయించారు. పెద్దఎత్తున వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్ప డడంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకున్నారు.సీపీఐ నాయకులు చెన్నా రాయుడును బలవంతంగా పక్కకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. సమస్య పరిష్క రించినప్పుడే ఆందోళన విరమిస్తామని ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అక్కడికి రెవెన్యూ, ఎంపీడీవో,ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేరుకొని నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఆందోళన విరమించాలని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే ఉపాధి కల్పన

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే కల్పన ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జవహర్లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ వీసీ ఆచార్య సుదర్శన్‌రావు పేర్కొన్నారు. అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలలో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల అగ్రగామిగా నిలిచిందన్నారు.విద్యార్థుల భవితకు భరోసాగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ, పరిశోధన పరికరాలు, వినూత్న ఆవిష్కరణలు, పారిశ్రామిక ఉపాధి నియామకాలు, డిజిటల్ లైబ్రరీ చేపట్టారన్నారు.యూజీసీఅటానమస్ సాధించే కళాశాలలో చేరారని పేర్కొన్నారు.కళాశాల చైర్మన్ మాట్లాడుతూ కళాశాలను ఎంపిక చేసుకున్న ప్రతి విద్యార్థుల కలల స్వప్నాన్ని నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. పారిశ్రామిక కంపెనీల అనుసంధానంతో ఇంటర్న్‌షిప్ శిక్షణతో పుస్తకాలలోని సాధించిన పట్టుతోపాటు వాస్తవిక పరిశోధాత్మక అధ్యయనం విద్యార్థులకు అందిస్తూ ఉన్నామన్నారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.రమేష్‌నాయుడు, ప్రిన్సిపల్ డా.రామమూర్తి, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఎం సురేంద్ర నాయుడు,సి.రాజేశ్వరి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పురాతన కట్టడాలను పరిరక్షించాలి–జిల్లా కలెక్టర్ డాక్టర్

విశాలాంధ్ర–అనంతపురం: పురాతన కట్టడాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్దనున్న పాత ఆర్డీవో కార్యాలయం భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురాతనమైన పాత ఆర్డీవో కార్యాలయాన్ని, జిల్లా జైలును అభివృద్ధి చేసేందుకు, టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పురాతన భవనాలను కాపాడుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరామిరెడ్డి, సర్వేయర్ ప్రతాపరెడ్డి, ఆర్ఐ సందీప్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నగరవనంను పరిశీలన

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని గత హాయంలో పట్టణ ప్రజలు చిన్నపిల్లల కోసం నగరవనం ఏర్పాటు చేశారు. ప్రభుత్వాలు మారడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయని సమాచారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు, ధర్మతేజ బుధవారం నగరవనాన్ని అటవీశాఖ అధికారులతో పరిశీలించి త్వరితగతన నగరవనాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. అధికారులకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.

కుష్టు వ్యాధిపై ఇంటింటా సర్వే



విశాలాంధ్ర–బొమ్మనహాల్: మండల పరిధిలోని ఉద్దేహల్ గ్రామంలో బుధవారం వైద్య సిబ్బంది పూర్తి వ్యాధిపై సర్వే నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, జైనాబిలు కుష్టువ్యాధి లక్షణాలపై ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. వ్యాధిలక్షణాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటివ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి అని తెలిపారు.

అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర–ఉరవకొండ: స్థానిక గవిమఠం వద్ద గత కొన్ని నెలలుగా మతిస్థిమిత్తం సరిగ్గాలేకా మట్టి తింటూ ఉన్న 18 సంవత్సరాలు యువకుడు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. బీహార్ రాష్ట్రం, శివన్ జిల్లా, జాముగ్రామానికి చెందిన బీజాయ్ కుమార్ గా గుర్తించారు. ఈ విషయాన్ని స్థానికలతో పాటు ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళి ఉరవకొండ ఎస్సై రాఘవేంద్రప్పకు సమాచారం అందించడంతో ఎస్సైకూడా వెంటనే స్పందించడంతో ఆపద్భాందవ ట్రస్ట్ బృందం పంచాయతీ కార్యదర్శి గౌస్ సహకారంతో పోలీసులు, గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి వెలిగొండ రోడ్డు వద్ద ఉన్న హిందు స్మశాన వాటిక నందు అంత్యక్రియలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.

ఈకార్యక్రమంలో ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు, వేల్పుల మురళి, నూర్ బాష,భీమేష్, అశోక్, రమేష్, నవీన్, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జయకుమార్ సోము, శేఖర్, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీచేసి, పలురికార్డులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కంప్యూటర్ గదిని ప్రతిగదిని క్షుణ్ణంగా పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న మీ సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి చేశారు. మీ సేవ నిర్వాహకులు గురు దత్తును మీ సేవ కేంద్రంకు సంబంధించిన పలువివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవిన్యూ సిబ్బందికి పలు సలహా సూచనలిచ్చారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణలోని రైతులను తహశీల్దార్ కార్యాలయం వచ్చిన రైతులను వారి సమస్యలను తెలుసుకొనిపరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. సీపీఐ నాయకులు జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.మండలకేంద్రంలో 17 పంచాయతీలున్నాయని, నిత్యం మహిళలు మండలకేంద్రంలో రాకపోకలు జరుగు తుంటాయని, మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని,బస్టాండ్ ఆవరణలో మరుగు దొడ్ల ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సీపీఐ మండల కార్యదర్శి జిగిలి ఈశ్వరయ్య, టీడీపీ సీనియర్ నాయకులు ఎద్దుల రాముడులు వినతిపత్రం అందజేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తో మాట్లాడారు. నిత్యం వందలాది మంది మండల కేంద్రంలోని ప్రజలు రాకపోకలు జరుగుతుంటాయని, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయానికి తెలియజేసి తక్షణమే మరుగుదొడ్లు సదుపాయం కల్పిస్తామని జేసీ హామీ ఇచ్చారు.

మానవసేవే మాధవసేవను నిరూపించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-గుడిబండ: పెనుగొండ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ హిందూపురం నుండి అమరాపురం వెళ్లే మార్గమధ్యలో కరికెర గ్రామానికి చెందిన కిరణ్‌ను తన పని నిమిత్తం మదకశిరకు వెళుతుండగా జమ్మలబండ గ్రామ సమీపంలో అత్వస్థతకు గురయ్యాడు. రోడ్డు మార్గాన వెళుతున్న జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తన వాహనాన్ని ఆపి తన వాహనంలోనే గుడిబండ ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యచికిత్స అందించాలని ఆసుపత్రి వర్గాలకు ఆదేశించారు. ఈవిషయాన్ని గుడిబండలోని ప్రజలు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సేవను చూసి మానవసేవే మాధవసేవ అని నిరూపించుకున్న వ్యక్తి సబ్ కలెక్టర్ గా ఉండడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. అనంతరం ఆయన గుడిబండ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల్లో విధులు నిర్వహిస్తున్న వీఆర్వోలు రైతులు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని లేని పక్షంలో సంబంధిత వీఆర్వోపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ప్రతాపరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రాం భూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ బిలాల్, వీఆర్వోలు త్యాగరాజు స్వామి, నరసింహమూర్తి,దీపారాణి, రాజు,నేత్రావతి, తిప్పే స్వామి,లు పాల్గొన్నారు.

మానవతను చాటుకున్న డోలా రాజారెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: మానవతావాదిగా,వ్యాపారవేత్తగా కొనసాగుతూనే మరోపక్క పట్టణంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల వద్ద డోల రాజారెడ్డి మంచి గుర్తింపు పొందారు. 39వ వార్డులో చిన్నారి దీక్షిత(5) తీవ్ర జ్వరంతో బాధపడుతూ బెంగళూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన విషయాన్ని తెలుసుకొని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డోలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలుపుతూ రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు.

ఉద్యాన పంటల కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కదిరి: ఉద్యాన పంటల కోసం దరఖాస్తు చేసుకోవాలనిఎంపీడీవో అంజనప్ప పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ, హౌసింగ్ నిర్మాణాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఐదెకరాల లోపు భూమి ఉండి.. జాబ్‌కార్డు కలిగిన రైతులు ఉపాధి హామి కింద ఉద్యాన పంటలు సాగు కొనుటకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని ఆసక్తి కలిగిన రైతులు మీ సచివాలయం లేదా ఫీల్డ్ సహాయకులను సంప్రదించి సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం వినియోగించుకోవాలని కోరారు.మండల పరిధిలో గతంలో ప్రారంభమైన ఇళ్ళ నిర్మాణంలో ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి? ఏదశలోఉన్నాయి? వాటిపై హౌసింగ్ అధికారుల ద్వారా సమాచారాన్ని తీసుకొన్నారు. పెండింగ్‌లోని నిర్మాణాలు పనులు ప్రారంభిస్తే బిల్లులు మంజూరు చేస్తామన్నారు.

ఆక్రమణకు గురైన రహదారిని పరిశీలన

విశాలాంధ్ర-కొత్తచెరువు: బీసీ కాలనీలోకి వెళ్లే ప్రధాన రహదారి ఆక్రమణకు గురైనందున వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నందున వాటిని తొలగించడానికి శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే సింధూర ఆదేశించడంతో బుధవారం మేజర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి పరిశీలించారు. గతంలో ఈ రహదారి 33 అడుగులు వెడల్పు ఉండేదని ఇప్పుడు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించుకోవడంతో రహదారి చిన్నదవడంతో వాహనాలు రాకపోవుటకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నదన్నారు.అక్కడ డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు రోడ్డు మీదనే పారుతున్నందున అపరిశుభ్రత నెలకొందన్నారు. తక్షణమే ఈ ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శి అజయ్, పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలసిన జీఎం శేఖర్



విశాలాంధ్ర-గోరంట్ల: జిల్లా కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్‌ని శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షులు జి.యం.శేఖర్ కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిమ అందించి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌తో జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాదులో ఆకట్టుకున్న ధర్మవరం నృత్య ప్రదర్శనలు



విశాలాంధ్ర-ధర్మవరం: హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలోతెలంగాణ బోనాల సంబరాలు-2024 కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ఆహ్వానం మేరకు శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన మానస నృత్య కళాకేంద్రం వారి శిష్య బృందం పాల్గొన్నారు. ఈసందర్భంగా గురువు మానస మాట్లాడుతూ బోనాల సంబరాల కార్యక్రమానికి మమ్ములను ఆహ్వానించడం మాకెంతో సంతోషంగా ఉందని, ధర్మవరం నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకోవడం మాకు మరింత ఉత్సాహాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ నృత్య ప్రదర్శనలో శిష్య బృందం రుత్విక, లిసికా సాయి దుర్గ, కీర్తి శ్రీ, లికిత పాల్గొనడం జరిగిందని తెలిపారు. అనంతరం నిత్య ప్రదర్శన చేసిన వారందరినీ కూడా తెలంగాణ బోనాల సంబరాల కమిటీ వారు ఘనంగా శాలువాతో సత్కరించారని తదుపరి "జ్ఞాన సరస్వతి"అవార్డ్ పురస్కారములు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. మున్ముందు మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను మరింత విస్తరింపచేస్తానని గురువు మానస తెలిపారు. మొత్తం మీద రవీంద్ర భారతి ఆడిటోరియంలో మానస నృత్య కళా కేంద్రం వారు ప్రదర్శించిన నృత్యం అందరిని ఆకట్టుకుంది.

అధికారుల నిర్లక్ష్యం.. మూలన పడ్డ వాహనాలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తిమున్సిపాల్టీలో చెత్త వాహనాలు మూలకు చేరాయి. వాహనాలు కొని ఏడాది గడవకముందే చిన్నపాటి రిపేరీలు చేయించేవారు.వాహనాలు మున్సిపల్ పరిధిలో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మున్సిపాల్టీలో దాదాపు 6 నెలల క్రితం రూ.20 లక్షలు వెచ్చించి 10 వాహనాలు కొనుగోలు చేసారు. కాని వాటికి సర్వీసింగ్ చేయించేందుకు మున్సిపాల్టీలో బిల్లులు పెట్టకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు అవస్థలు పడుతున్నారు. ఈ వాహనాలుంటే పారిశుద్ధ్య కార్మికులకు సైతం పనిభారం తగ్గుతుంది. ఇదంతా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ నిర్లక్ష్యం వల్లే మూలకు చేరాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవచూపి రిపేరీ చేయించకపోతే వాహనాలు తుప్పుపట్టడం ఖాయం. ప్రజాధనం దుర్వినియోగమవ్వడం తథ్యమని ప్రజలు వాపోతున్నారు.ఉన్నతాధికారులు స్పందించి వాహనాలకు సర్వీసింగ్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అత్యున్నత ప్రమాణాలతో బోధన సాగించాలి

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపు న్యాక్ టీమ్ సభ్యుల పిలుపు



విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న న్యాక్ బృంద పర్యటన బుధవారంతో ముగిసింది. విద్యా ప్రమాణాలు అంచనా వేసి, గ్రేడింగ్ నిర్ణయించే న్యాక్ బృందసభ్యులు ముగింపు సమావేశంలో అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. మారుమూల గ్రామాల నుండి కళాశాలకు వచ్చి చదువుకునే పేద విద్యార్థులకు అత్యంత ప్రమాణాలతో బోధన అందిస్తూ,వారి ఉన్నతస్థితికి పాటుపడుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదితే బాధ్యతను తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు, అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో న్యాక్‌బృందం చైర్మన్ ప్రొఫెసర్ రాజేంద్ర సింగ్ సంగ్వాన్, మెంబర్‌కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ బ్రజబల్లాపాల్, టీం సభ్యులు డా. కె. పాల్ న్యూమన్, ఐక్యు ఏసీ కో-ఆర్డినేటర్ డా.బి.యశోదరాణి, వైస్ ప్రిన్సిపల్ డా.కె.జయప్ప, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అమరావతికి నిధులు కేటాయించడం హర్షనీయం

విశాలాంధ్ర-పుట్టపర్తి : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఏపీకి సానుకూలంగా నిధులు కేటాయించడం హర్షనీయమని టీడీపీ జిల్లా కార్యదర్శి ఆదినారాయణ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అమరావతికి రూ.15 వేల కోట్లు కేటాయించడం,పోలవరం నిర్మాణానికి కేంద్రం సహాయం చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం శుభ పరిణామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించారన్నారు. కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా జగన్ ప్రభుత్వం తెచ్చుకోలేకపోయిందన్నారు. ప్రస్తుతం సమర్థవంతమైన కూటమి ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో సఫలీకృతం అవుతుందని ఆదినారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా..!



విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: ఇటీవల జరిగిన ఎన్నికలలో స్థానిక ఎంపీపీ చేసిన దాడులు, దౌర్జన్యాలను నిరశిస్తూ బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు.టీడీపీ నాయకులు, అనేక కారణాలతో కోరం లేకపోవడంతో మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఈ సమావేశానికి వైసీపీ ఎంపీటీసీ సభ్యులు రాకపోవడంతో అయోమయంలో పడ్డ ఎంపీపీ, మెజారిటీ వైసీపీ ఎంపీటీసీ సభ్యులు సమావేశ తీరును వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం తెలుస్తున్నది. దీంతో ఆయన పోలీసులతో రంగప్రవేశం చేయించి నాటకాలు ఆడుతున్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఈనెల 27న జరిగే సర్వసభ్య సమావేశం కోసం వేచి చూడాల్సిందే. ఈ కార్యక్రమంలో మండలం జడ్పిటిసి అనూష, వైస్ ఎంపీపీ బయ్యప్ప, సర్పంచ్ జయలలిత ఎంపీటీసీలు నాగమణి, లక్ష్మీదేవి, ఇర్షాద్ బేగం, నాయకులు నాగరాజు యాదవ్, బాబు రెడ్డి, గౌరీశంకర్, బిజెపి మండల కన్వీనర్ హరి ప్రసాద్‌రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, నాగరాజ్ స్వామి, జనార్దన్ రెడ్డి, కొండప్ప, జిక్రియ, వెంకటేష్, ఆదినారాయణ, చౌడప్ప, షఫీ, రాజు, వెంకటేష్, భాస్కర్, క్రిష్టప్ప, అంజి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో రాజకీయ లుకలుకలు

ఎంపీపీని మార్చే యోచనలో టీడీపీ వ్యూహాలు



విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: ఇటీవల వైసీపీ ప్రభుత్వం ఘోర పరాజయం కావడంతో ఎంపీడీవో కార్యాలయంలో బుధవారంజరిగే సర్వసభ్య సమావేశంలో రాజకీయ లుకలుకలతో పాటు ఎంపీపీని మార్చే యోచనలోటీడీపీవ్యూహాత్మకాలు మొదలయ్యాయి. వైసీపీకి చెందిన ఎంపీపీ పురుషోత్తంరెడ్డిని ఆ పదవి నుండి దింపేసి టీడీపీ మార్క్ రాజకీయం చేయాలని స్థానిక నాయకులు పెద్దస్కెచ్ వేశారు. సర్వసభ్య సమావేశాన్ని వరుసగా మూడుసార్లు వాయిదా వేస్తే, సంబంధిత ఎంపీపీని మార్చే అవకాశం ఉంది. దీంతో స్థానిక టీడీపీ నాయకులు పలువురు ఎంపీపీని మార్చి యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది, బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు సకాలంలో రాకపోవడంతో సభను ఎంపీడీవో రామకుమార్ అర్ధాంతరంగా నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు, ఇదే తరహాలో మూడుసార్లు సర్వసభ్య సమావేశం వాయిదా పడితే ఎంపీపీని మార్చే అవకాశం లేకపోలేదు, ముఖ్యంగా వైసీపీకి చెందిన వ్యక్తి ఎంపీపీ కావడంతో అతనిని మార్చి టీడీపీకి చెందిన వ్యక్తిని ఎంపీపీగా చేసుకోవాలని వ్యూహాలు పన్ను తున్నట్లు సమాచారం. ఇదే జరిగితే చిలమత్తూరులో వైసీపీకి బిగ్ షాక్ తగిలే అవకాశం ఉంటుంది. గత జీవో ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గా రాజశేఖర్ రెడ్డి ఉన్న ఆసమయంలో ఓజీవో అమలు చేశారు.ఎంపీపీగా ఉన్న వ్యక్తి నాలుగు సంవత్సరాలు పాటు దించే ఆస్కారం లేదు. అయితే ఆజీవోను బ్రేక్ చేస్తూ మూడుసార్లు సర్వసభ్య సమావేశాలకు హాజరు కాకపోయినా యెడల ఎంపీపీని తొలగించే అవకాశం ఉన్నట్లు రాజకీయ మేధావులు పరిశీలకులు చెబుతున్నారు, కావున జీవో ప్రకారం వైసీపీ ఎంపీపీకి గట్టి దెబ్బ కొట్టే అవకాశం ఉంటుందేమోనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అనంతరం హాజరైన ఎంపీటీసీలు ఎంపీడీవోతో సమావేశం నిర్వహించాలని పట్టుపట్టగా జీవో ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని, ఇందులో భాగంగా ఈనెల 27 శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన చిలకం మధుసూదన్‌రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీసత్య సాయి జిల్లా నూతన కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన టీఎస్. చేతన్‌ను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ సమస్యలపై, జిల్లా సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆబు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి నారా నాగేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పదో తరగతి విద్యార్థిని సుకన్య రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, పిటి మహేష్‌లు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థికి తమ అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇదివరలో అనంతపూర్ ఆర్డిటి మైదానంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడాపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కావడంతో ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో స్థానం సంపాదించుకోవాలని కోరారు.

27న షూటింగ్ బాల్ జట్టు ఎంపికలు

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ (16 ఏళ్ల లోపు బాల బాలికలకు) జిల్లా జట్టు ఎంపికల కోసం ఈనెల 27వ తేదీన ధర్మవరం పట్టణములో జూనియర్ కళాశాల మైదానం నందు నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఇంచార్జ్ జింక ఉదయ్‌కిరణ్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా క్రీడాకారులు 1.4.2008 తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 94400 41552 సంప్రదించాలని తెలిపారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా మహబూబ్‌వలి



విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా సూపరింటెండెంట్ మహబూబ్‌వలి బుధవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇంచార్జ్ ఎంపీడీవోగా పని చేస్తున్న సిద్ధారెడ్డి ఈవోఆర్డీగా విధులకు హాజరయ్యారు.ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలాభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ఇందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. ఏపీఓ నాగిరెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన సర్వేర్ల యూనియన్ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించిన సర్వే యర్ల యూనియన్ బృందం విజయవాడలోని నూతనంగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అండ్ సెటిల్మెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన బాలాజీరావును మర్యాద పూర్వకంగా కలసి ఆయనకు యూనియన్ నాయకులు అభినందనలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం యూనియన్ నాయకులు కమిషనర్ కు తెలిపినట్లు రాష్ట్రసర్వేయర్లు యూనియన్ అధ్యక్షులు చిరంజీవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోదండపాణి, జిల్లా అధ్యక్షుడు తాతయ్యలు తెలిపారు.

ఎరువులు విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని అగళి రోడ్ నందుగల ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి రైతు స్వయం సహాయక సంఘం ద్వారా రాయితీపై ఎరువులు ఉలవలు,కందులు,జొన్నలు అలసందలు తదితర విత్తనాలు,డిఏపి,కాంప్లెక్స్ కార్పోనేట్రేట్ ఎరువులు వంటివి తక్కువ ధరకే లభించునని ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కో-ఆర్డినేటర్ నాగరాజు తెలిపారు. వివరాలకు 89199 98177-95739 40688 సంప్రదించాలని తెలిపారు.

శరవేగంగా జరుగుతున్న రోడ్డు పనులు

విశాలాంధ్ర-కదిరి: ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి-రాయచోటి రోడ్డు పనులు జరుగుతున్నాయి. కదిరి నుండి ఎన్‌పి.కుంట వరకు 30 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే మోకాలు లోతుగుంతల్లో ప్రయాణం చెయ్యలేక తీవ్ర ఇబ్బందులకు ప్రజలు గురయ్యేవారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన కందికుంట వెంకటప్రసాద్ మూడు నెలల కాలంలో రహదారిని అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో రోడ్డు పనులు పూర్తి చేస్తున్న ఎమ్మెల్యే కి ఆయా ప్రాంత ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

సచివాలయాలు ప్రజా సమస్యలు పరిష్కరించేలా ఉండాలి



విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామాలలోని ప్రతి సచివాలయంలో ప్రజల యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా ఉండాలని, అందుకు సచివాలయ ఉద్యోగులు సేవాభావంతో, బాధ్యతతో నడుచుకోవాలని డీసీడీవో శివారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో పనిచేయు పంచాయతీ కార్యదర్శులకు, వెల్ఫేర్ సహాయకులకు, డిజిటల్ సహాయకులతో సమీక్ష సమావేశాన్ని వారు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సచివాలయంలో ప్రతి వ్యక్తికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం నిర్ణయించిన సేవలను, వారు అందించేలా కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా సచివాలయాలలో ప్రజలకు చేయాల్సిన సేవలు, కాలపరమతి వివరాలు కూడా వారు తెలియజేశారు. అదేవిధంగా సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని వారు ఆదేశించడం జరిగింది. తదుపరి డీఎల్‌పీవో శిరోమణి సీజనల్ వ్యాధులు, వాటి నివారణ, తీసుకోవలసిన చర్యలను గూర్చి వివరించారు. సమావేశానికి ముందు నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ మృతికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబీ, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో స్మశాన వాటికల నిర్వహణ కూడా గాడి తప్పింది..

నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్



విశాలాంధ్ర-ధర్మవరం: వైసీపీ హయాంలో స్మశాన వాటికల నిర్వహణ కూడా గాడి తప్పిందని ఎందుకు హిందూ స్మశాన వాటికనే నిదర్శనమని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు టిడిపి నాయకులతో కలిసి హిందూ స్మశాన వాటికను పరిశీలించి అక్కడి పరిస్థితులను చూసి పరిస్థితి ఇంతే అధ్వానంగా ఉందేంటి అని అడిగి తెలుసుకున్నారు. పరిపాలన గాడి తప్పడమే కాకుండా.. స్మశాన వాటికల నిర్వహణ కూడా సరిగా చేయలేకపోయారని వారు దుయ్యబట్టారు.వర్షం వస్తే..స్మశాన వాటిక లోకి వస్తున్న వర్షపు నీరు చేరుతుండటాన్ని శ్రీరామ్ పరిశీలించారు. వెంటనే ఈ వర్షపు నీటిని లింక్ డ్రైనేజ్ ద్వారా కనెక్ట్ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుత్తేదారుడుకు ఇచ్చిన బర్నింగ్ మిషన్ పనులు అర్ధాంతంగా నిలిపివేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో బ్రతికున్న మనుషులకే ఎలాగో విలువ ఇవ్వలేదని.. ఇక చనిపోతే కనీసం వారిని పూడ్చేందుకు కూడా సరైన వసతులు లేకుండా చేశారన్నారు. త్వరలోనే ఈ స్మశాన వాటికలో సమస్యల్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ తో చర్చించి పరిష్కరించి అభివృద్ధి చేస్తామన్నారు. స్మశాన వాటిక పరిసర ప్రాంతాల్లో చెట్లునాటి పార్కు తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం ఇక్కడ స్థలం చాలా తక్కువగా ఉందని.. హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ పితామహుని జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక బాబు జగ్జీవన్ రామ్ నగర్ లోని ప్రధాన గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 134 వ జయంతి వేడుకలు గ్రంథాలయాధికారిణి అంజలి సౌభాగ్యవతి, పాఠకులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ అయ్యంకి వెంకట రమణయ్య 1890 పశ్చిమ గోదావరిజిల్లా కుంకుదురులో జన్మించారని, 1914 లో రాష్ట్ర లైబ్రరీ అసోసియేషన్ స్థాపించడం జరిగిందని ఏడాదిగా ఎనలేని కృషిని చేయడం జరిగిందని తెలిపారు. అందుకే వారిని గ్రంథాలయ పితామహునిగా కీర్తించుకుంటున్నారని తెలిపారు. వారు గ్రంథాలయానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణా నాయక్, గంగాధర్, సత్యనారాయణ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు తపాలా పథకాలు సద్వినియోగం చేసుకోండి



విశాలాంధ్ర-ధర్మవరం: తపాలా శాఖలోని వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని చక్కటి భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని ధర్మవరం సబ్ డివిజన్ తపాలా ఇన్స్పెక్టర్ రాజేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల ప్రధాన తపాలా కార్యాలయంలో ఖాతాదారులకు, ప్రజలకు, సిబ్బందికి తపాలా శాఖలో ఉన్నటువంటి 11 పథకాలపై వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి, జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ శైలజ, ప్రభుత్వ ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ వెంకటేష్, ఏపీఎం సేవింగ్స్ బ్యాంక్ వేదాంతులు పాల్గొన్నారు. అనంతరం రాజేష్, వేదాంతులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల కొరకు 10 పథకాలను ప్రవేశపెట్టిందని, ఈ పథకాలను సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజల యొక్క జీవితం సాఫీగా, సుఖవంతంగా జరుగుతుందని తెలిపారు. తపాలా శాఖ ఇస్తున్న పథకాలలో సేవింగ్ బ్యాంక్, రికరింగ్ డిపాజిట్, టైం డివిజన్, మనీ ఇన్కమ్ స్కీమ్, కిషన్ వికాస్ పత్ర, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, సీనియర్ సిటిజన్ సేవింగ్ సర్టిఫికెట్, సుకన్య సమృద్ధి అకౌంట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ యొక్క వల్ల ఉపయోగపడే పలు విషయాలను వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా సావినీరును కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఐపిపి బి తదితర వాటిని కూడా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం స్పెషల్ డ్రైవ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అవగాహన కార్యక్రమంలో ఖాతాదారులకు, ప్రజలకు వచ్చిన అనుమానాలను కూడా నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయం పేరుతో ఆర్చ్ ఏర్పాటు చేయండి



విశాలాంధ్ర-లేపాక్షి : దక్షిణ భారతదేశంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దేవాలయాన్ని సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం స్వాగత ద్వారం జాతీయ రహదారిలో 2 చోట్ల ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు తహశీల్దార్ బాలనరసింహులకు బుధవారం వినతి పత్రంను అందజేసారు. లేపాక్షి బయట జాతీయ రహదారి ఉండడంతో లేపాక్షి ఆలయాన్ని సందర్శించడానికి అటు హిందూపురం నుండి ఇటు కొడికొండ చెకోపోస్టుకు వచ్చే పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. నేమ్ బోర్డు లేకపోవడంతో లేపాక్షికి అటు, ఇటు కిలో మీటరు దూరం వెళ్లి అడుగుకొని ఆలయాన్ని సందర్శిస్తున్నారని పేర్కొన్నారు. జాతీయ రహదారిలో ఉన్న పిల్లిగుండ్ల సమీపంలోని సర్కిల్, గలిబిపల్లి క్రాస్ సమీపంలో నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని తహశీల్దారుకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివప్ప, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, సహాయక కార్యదర్శి గౌతం కుమార్, గంగన్న మారయ్య బాలు నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎన్నికైన అరుణకు అభినందనలు



విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు ఇచ్చిన నేషనల్ ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ సంస్థ నిర్వహించిన సర్వేలో భాగంగా బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్న శాంతనికేతన్ యజమాన్యం శ్రీకాంత్ అరుణకి పెనుకొండ పట్టణం లోని శాంతినికేతన్ స్కూల్ నందు టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, బాబుల్ రెడ్డి, సుబ్రహ్మణ్యం,కురబ నంజుండ, పోతన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై అవగాహన

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కె.జి.యన్ పాళ్యంలో ఉపాధి పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో భార్గవి మాట్లాడుతూ ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూలీలు, ఉపాధి హామీని సద్వియం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు,గురువారం 25, జూలై 2024

కాలాన్ని మేల్కొల్పిన కవి జాషువా" మహాకవి గుర్రం జాషువా-మాజీ మంత్రి శైలజానాథ్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జాషువా ప్రపంచంలోనే పేరు పేరు ప్రఖ్యాత రచయితగా రచనల ద్వారా కాలాన్ని మేల్కొలిపిన కవి అని కాంగ్రెస్ మాజీ పిసిసి అధ్యక్షులు,మాజీ మంత్రి సాక్యము శైలజానాథ్ పేర్కొన్నారు. బుధవారం మహాకవి గుర్రం జాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా గారి 53వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్ట్స్ కళాశాల కామర్స్ సెమినార్ హాల్లో నిర్వహించిన జాషువా సాహితీ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ ప్రసంగిస్తూ జాషువా సాహిత్యం నేటి యువతరానికి ఎంత అవసరమని, జాషువా సాహిత్యం విశ్వ జనీనమైనదని, జాషువా సాహిత్యం పండితులకు పామురులకు సరళంగా అర్థమయ్యే సాహిత్యమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలని కోరుకున్న కవి జాషువా గాకని అదేవిధంగా అసమానతలు లేని సమసమాజ నిర్మాణం జరగాలని తన జీవిత అనుభవ సారంగా గొప్ప సాహిత్యాన్ని లోకానికి అందించిన విశ్వ నరుడు జాషువా అని ఆయన కొనియాడారు. జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్ నాగ లింగయ్య మాట్లాడుతూ జాషువా సాహిత్యాన్ని విద్యార్థి లోకానికి అందించాల్సిన బాధ్యత ఎంతో అవసరం అని కొనియాడారు. ప్రధాన వక్తగా హాజరైన జనప్రియ కవి ఏలూరు యంగన్న మాట్లాడుతూ వర్ణ సమాజము ,వర్గ సమాజం పోవాలని. సాహిత్యాన్ని సృష్టించి మహాకవి జాషువా అని అన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సి ఆర్ దివాకర్ రెడ్డి ప్రసంగిస్తూ తన సాహిత్యం ద్వారా సామాజిక విప్లవాన్ని కోరుకున్న మహాకవి జాషువా అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి ప్రసంగిస్తూ గబ్బిలం, కాందశీకుడు ,బాపూజీ, నేతాజీ ,ముంతాజ్ మహల్, ఫిరదౌసి వంటి కావ్యాల ద్వారా తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవి అని కొనియాడారు. లలిత కళా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గాజుల వెంకటసుబ్బయ్య, ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ అధ్యాపకుడు డాక్టర్ అంటే శ్రీనివాస్, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర, అంకే రామలింగయ్య జాషువా సాహిత్యం పై ప్రసంగించారు. జాషువా సాహిత్యం పై నిర్వహించిన వక్తృత్వ వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజేతులైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం అతిధుల చేత చేయించారు.

ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు ఆర్ట్స్ కళాశాల ప్రధాన గేటుకు ఎదురుగా ఉన్న మహాకవి గుర్రం జాషువా విగ్రహానికి మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్, ఆర్ట్స్ కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివాకర్ రెడ్డి, జాషువా సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి హెచ్ నాగ లింగయ్య ,డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, అంకే రామలింగమయ్య, గంగిరెడ్డి గారి అశ్వర్థ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ యోగేశ్వర నాయుడు, డాక్టర్ అంకె శ్రీనివాస్, డాక్టర్ అంకే మదన్మోహన్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేత ఘనంగా పుష్పమలాలంకరణ చేయడం జరిగిందిామర్స్ సెమినార్ హాల్లో నిర్వహించిన జాషువా సాహితీ సదస్సుకు కార్యక్రమంలో హెచ్ రామచంద్ర, బీసీ లక్ష్మన్న, పూజారి ఈరన్న, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ విశ్రాంత డివిజనల్ మేనేజర్ ఓబులపతి, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు హరి, పసులూరి ఓబులేసు, ప్రజా గాయకుడు దాసరి ఆదినారాయణ, టీవీ రెడ్డి, రియాజ్ అహ్మద్, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు విశాలాంధ్ర బుక్ హౌస్ సిబ్బంది పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్, ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేశారు.

ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-పెనుకొండ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బుధవారం కళాశాలలో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 53వ వర్ధంతిని కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సభ్యులు ఎం ఎన్ మూర్తి మరియు కళాశాల చరిత్ర అధ్యాపకులు మూర్తి , ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు హఫీజ్, శంకర్ నాయక్, శ్రీలేఖ మరియు అధ్యాపకులు శంకరప్ప, శివన్న, తదితరులు పాల్గొని విద్యార్థులకు జాషువా రచనలను తెలుగు సాహిత్యానికి జాషువా చేసిన కార్యక్రమాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఆయన కులాలకు మతాలకు అతీతంగా నవ సమాజ అభ్యున్నత కోసం కృషి చేశాడని, అలాగే మంచి కవిత సంపుటలను రాశాడని కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

బడ్జెట్లో రాష్ట్రంపై కేంద్రం ప్రత్యేక చొరవచూపించడంఅభినందనీయం

విశాలాంధ్ర-శింగనమల: రాష్ట్రంలో అన్ని ప్రాంతాల, రంగాల అభివృద్ధికి నిధులు రాబట్టిన కూటమి ప్రభుత్వం.కేంద్ర బడ్జెట్లో సీఎం చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్కు స్పష్టంగా కనిపించిందని జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షుడు తోట ఓబులేసు బుధవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ నిధులు రాబట్టారని . వెనకబడిన ప్రాంతాలకు నిధులతో కరువు జిల్లా అనంత అభివృద్ధికి బాటలువేసినట్లయిందని . హైదరాబాద్ బెంగళూరు పారిశ్రామిక కారిడార్ తో ఇండస్ట్రియల్ అభివృద్ధి జరగడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. రైల్వే విద్యుత్ ప్రాజెక్టులకు,రహదారులు నిర్మాణానికి ప్రత్యేక నిధులు, పోలవరం పూర్తికి సంపూర్ణ సహకారం మొదటి బడ్జెట్లోనే కేంద్రం ఆంధ్రప్రదేశ్ పై ప్రత్యేక చొరవ చూపించడం చాలా సంతోషించతగ్గ విషయమన్నారు.

ముఖ్యమంత్రి , డిప్యూటీ సీఎం ఫోటోల పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: నియోజకవర్గ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖా మంత్రి యస్.సవితమ్మ మరియు హిందూపురం పార్లమెంటు సభ్యుడు బి.కే.పార్థసారథి ఆదేశాల మేరకు ప్రభుత్వ మండల అగ్రికల్చర్ ఆఫీస్ కార్యాలయానికి ముఖ్యమంత్రి , డిప్యూటీ సీఎం ఫోటోలను గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. గోరంట్ల ప్రభుత్వ కార్యాలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రంలో ఉన్న అగ్రికల్చర్ ఆఫీస్ మరియు పాలసముద్రం పంచాయతీ కేంద్రంలో ఉన్న అగ్రికల్చర్ ఆఫీస్ నందు అధికారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో బెల్లాలచెరువు చంద్ర (టీడీపీ రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్), మరియు మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి, వడిగేపల్లి పంచాయతీ సర్పంచ్ నరసింహా మూర్తి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కలెక్టర్ ను కలిసి సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ టిఎస్ చేతన్ ను మర్యాదపూర్వకంగా కలిసి తిలకం ధర్మవరం నియోజకవర్గం సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో పలు సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చలు అందించి శు భాకాంక్షలు తెలిపామన్నారు. అలాగే జిల్లా లోని సమస్యలతో పాటు ధర్మవరం నియోజకవర్గం లోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అబూ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య పథకం అర్హత ఉన్నవారికి మన బాధ్యతగా చూడాలి

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో అర్హత కలిగిన వారికి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మిషన్ వాత్సల్య పథకం అందేలా చూడాలని స్పాన్సర్‌షిప్ ప్రోగ్రామ్ కమిటీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో మిషన్ వాత్సల్య పథకం సంబంధించి స్పాన్సర్‌షిప్ ప్రోగ్రామ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మిషన్ వాత్సల్య గైడ్లైన్స్ ప్రకారం ఆరు కేటగిరీలలో వచ్చిన అప్లికేషన్లను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అర్హత కలిగిన వారిని ఎంపిక చేయాలన్నారు. ఒక బిడ్డ జీవ సంబంధమైన కుటుంబంలో (విస్తృత కుటుంబం మరియు రక్త బంధీకులతో సహా) అతని/ఆమె విద్యను కొనసాగించేందుకు వీలుగా హాని కలిగించే కుటుంబానికి స్పాన్సర్‌షిప్ నివారణ మరియు పునరావాస మద్దతు, ఉంటుందని తెలిపారు. తల్లి వితంతువు లేదా విడాకులు తీసుకున్న లేదా కుటుంబ విడిచిపెట్టి వెల్లినా వారి పిల్లలకు పెద్ద కుటుంబంలో నివసిస్తూ పిల్లలు అనాథలుగా ఉన్న వారికి, తల్లితండ్రులు ప్రాణాపాయ/ప్రాణాంతక వ్యాధికి గురైన వారికి, తల్లితండ్రులు అసమర్థులు లేదా పిల్లలను ఆర్థికంగా మరియు శరీరకంగా చూసుకోలేని వారు మరియు భౌతికంగా దూరమైన వారు, జేజే చట్టం, 2015 ప్రకారం సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలు అంటే ఇల్లు లేకుండా, ఏదైనా ప్రకృతి వైపరీత్యానికి గురైన వారు, బాల కార్మికులు, బాల్య వివాహ బాధితులు, పిల్లల అక్రమ రవాణా, హెచ్ఐవి /ఎయిడ్స్ బాధిత పిల్లలు, వికలాంగులు, తప్పిపోయిన లేదా పారిపోయిన పిల్లలు, బాల యాచకులు లేదా వీధిలో నివసిస్తున్న, హింసకు గురైన లేదా దుర్వినియోగం చేయబడిన లేదా దోపిడీకి గురైన పిల్లలు మద్దతు మరియు పునరావాసం అవసరం, 6 పిఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్స్ స్కీమ్ కింద కవర్ చేయబడిన పిల్లలు స్పాన్సర్‌షిప్ కోసం అర్హులు. స్పాన్సర్‌షిప్ వ్యవధి : జువైనల్, జస్టిస్ బోర్డ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లేదా చిల్డ్రన్స్ కోర్ట్ ద్వారా లిఖితపూర్వకంగా నమోదు చేయవలసిన కారణాల ఆధారంగా స్పాన్సర్‌షిప్ ను 18 సంవత్సరాల వరకు పొడిగించవచ్చు. స్పాన్సర్‌షిప్ మద్దతు వ్యవధి మిషన్ వాత్సల్య కాలంలో సహా టెర్మినస్ గా ఉంటుంది. మిషన్ వాత్సల్య పథకం కింద అర్హత కలిగిన పిల్లలకు స్పాన్సర్‌షిప్ లేదా ఫోస్టర్ కేర్ లేదా ఆఫ్టర్ కేర్ కోసం ఒక్క చిన్నారికి రూపాయలు 4000/- నెలవారి గ్రాండ్ అందించబడుతుందన్నారు. ఈ ప్రయోజనం కోసం ప్రతి జిల్లాలో స్పాన్సర్‌షిప్ మరియు ఫోస్టర్ కేర్ ఫంటిని సమీక్షించడానికి మరియు మంజూరు చేయడానికి స్పాన్సర్‌షిప్ మరియు ఫోస్టర్ కేర్ అప్రూవల్ కమిటీ ఉంటుందని, ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, డిడబ్ల్యు అండ్ సిడబ్ల్యూ అండ్ ఈవో కన్వీనర్ గాను, చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ కన్వీనర్ గాను, జిల్లా బాలల సంరక్షణ అధికారి సభ్యుడుగా, రక్షణ అధికారి కార్యదర్శిగా, స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ (ఎస్ ఏ ఏ) ప్రతినిధి, ఎన్జీవో (ఆర్ డి టి) ప్రతినిధి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, కమిటీ సభ్యులు డబ్ల్యు అండ్ సిడబ్ల్యూ అండ్ ఈవో మేడా రామలక్ష్మి, చంద్రకళ, దీప్తి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి ప్రత్యేక నిధులు కేటాయింపు ఎన్డీయే ఘనత.. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ఓబులేష్

విశాలాంధ్ర-ధర్మవరం: ఏపీకి ప్రత్యేక నిధు లు కేటాయింపు ఎన్డీఏ ఘనతేనని, ఇందుకు ఏపీ బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి కేంద్ర ప్రభు త్వం ప్రత్యేక నిధులు కేటాయింపు వెనుక వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కృషి ఉంది అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే. ఓబు లేసు ఈ సందర్భంగా పట్టణం లోని 28 వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..ఈఏడాది ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి రూ.15000 కోట్లు, జీవ నాడి పోలవరం ప్రాజెక్టికి అధిక నిధుల కేటాయింపు,వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కి నిధులు మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి,కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కు,ఏపీ సియం.చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రివర్యులు సత్యకుమార్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు.అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు,ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం ప్రకటించడాన్ని స్వాగతించారు.ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికా భివృద్ధికి ప్రత్యేక సహకారం రాష్ట్రం పారిశ్రామికంగా పరుగులు పెడుతుంది అన్నారు. ఏపీలోని వెనుకబడిన రాయలసీమ,ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించడం తో రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు.త్వరలో జరగబోయే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో అందరు పాల్గొని ధర్మవరం లో అత్యధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసిన పార్టీని పటిష్టం చేయాలని వారు పార్టీ కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో రమేష్, మహేష్,నబి రసూల్,సుబ్రహ్మణ్యం, కుళ్లాయప్ప, నాగభూషణం, వద్ది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త మృతి నాయకులు నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం లోని ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న బోయ మంజునాథ్(40) బుధవారం బ్రెయిన్ స్ట్రోక్ తో బెంగళూరులోని బాప్టిస్ట్ హాస్పిటల్ లో మృతి చెందారు. కుటుంబ సభ్యుల అనుమతితో అవయవదానం కూడా చేశారు, పెనుకొండ పట్టణం లోని ఎన్టీఆర్ కాలనీలోని వారి గృహం వద్ద మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు అశ్వర్థ నారాయణ, శ్రీరాములు, సుబ్రహ్మణ్యం, బోయ అంజినేయులు, నబి, గోపాల్, నర్సింహులు, గంగాధర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిఎం శేఖర్ పరామర్శ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణం లోని యువ మోర్చ మండల అధ్యక్షుడు కొర్రు ఆంజనేయులు నీళ్ల కొళాయి వద్ద ఘర్షణపడి గాయపడ్డాడు,దీంతో విష యం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ పరామర్శించారు. అలాగే ఆంజనేయస్వామి కాలనీలోని పూజారి సురేష్ కుమారుడు దేదీప్ గుండె పోటుతో మృతి చెందాడు. దీంతో వారిఇంటికి వెళ్లి పరామర్శించి అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

కలెక్టర్ తో కలిసిన బిజెపి నాయకులు

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: సత్య సాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంలో బుధవారం నూతనంగా నియ మితులైన కలెక్టర్ టిఎన్. చేతన్ ఐఏఎస్‌ను గౌరవ పెద్దలు సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి.యం. శేఖర్ పుట్టపర్తి కలెక్టర్ వారి కార్యాలయంలో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమ అందించి అందరి తరపున శుభాకాంక్షలు తెలియచేసి జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు, ఇందుకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పెనుకొండ మండలం సీఐటీయూ మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలం సిఐటియు కన్వీనర్ గా రమేష్, కో కన్వీనర్ బాబా వల్లి, కోశాధికారి బావ మ్మ, అంగన్ వాడి యూనియన్ సావిత్రమ్మ, లక్ష్మీదేవి, ఆశ వర్కర్స్ యూనియన్ రాజేశ్వరి, తోపుడు బ%శీ%డల సంఘం మా భాష, రాజు రావు, షేక్షావలి, హబీబ్, ఆరిఫ్, ఆటో యూనియన్ షరీఫ్, తిప్పన్న సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాగరాజు15మంది కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పెడపల్లి బాబా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి మూడోసారి మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాల రాస్తున్నటువంటి పరిస్థితి కార్మిక చట్టాలను బడబడ పెట్టుబడుదారిలో కు పారిశ్రమలకు ఊడిగం చేసే పద్ధతిలో మోడీ ప్రభుత్వం ఉంది అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంకార్మికుల సమస్యలు పట్టించుకోకుండా స్కీం వర్కర్లు రాజకీయ వేధింపులు గురి చేస్తున్నటువంటి పరిస్థితి వీటి అన్నిటి పైన జిల్లా వ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేయడం జరిగింది.

క్రీడ ప్రతిభవంతులకు ఏపీ ఎంసెట్ లో నిరాశ

అర్హులను నిర్ధారించని క్రీడా అసోసియేషన్



విశాలాంధ్ర-జెఎన్టియుఏ: క్రీడలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులకు ఏపీ ఎంసెట్లో నిరాశ ఎదురయింది. గత నెల విజయవాడలో క్రీడా కోటాలో ఎంసెట్లో ర్యాంకుల ఆధారంగా సర్టిఫికెట్లను పరిశీలించారు. అనంతరం అర్హత పాయింట్లు నమో దు చేసుకుని సర్టిఫికెట్ల నిర్ధారణకు ఆయా అసోసి యేషన్కు పంపారు. మొదట విడత కౌన్సెలింగ్ లో శాప్ తో విద్యార్థుల వివరాలను ఉన్నత విద్యా మండలికి చేరకపోవడంతో క్రీడా కోటాలో సీట్లను మొదటి విడతలో కలపలేదు. రెండో విడత సీట్లు అలాట్మెంట్ కు సం.. కౌన్సిలింగ్ లో స్పోర్ట్స్ కోటాలో విద్యార్థుల అర్హుల జాబితాను బుధవారం ఆన్లైన్లో ప్రవేశపెట్టారు.కొన్ని క్రీడా అసోసియేషన్లు సర్టిఫికెట్లను నిర్ధారణ చేయడంలో నిర్లక్ష్యపు వైఖరిని అనుసరిస్తూ ఉండటంతో ఏపీ ఎంసెట్లో 83 మంది విద్యార్థులు ఇంజనీరింగ్ సీటుకోల్పోయే ప్రమాదం చోటుచేసుకునే పరిస్థితి నెలకొన్నది.క్రీడలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ సా ధించిన క్రీడాకారుల పట్ల కొన్ని క్రీడాఅసోసియేషన్ పనితీరు.. ఏపీ ఎంసెట్లో నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తూ ఉంది. ఇంజనీరింగ్ లో ర్యాంకుల వారీగా క్రీడావిభాగంలో ఎంచుకున్న సీటు వచ్చే అవకాశాన్ని కోల్పోయే నిరాశ ఎదురు చూడవలసి వస్తూ ఉందని క్రీడాకారులు వాపోయారు. ఉన్నత విద్యా మండలి, ప్రభుత్వం చొరవచూపి క్రీడాఅసోసియేషన్ వేగవంతంగా సర్టిఫికెట్ల నిర్ధారణ చేసేలా చర్యలు తీసుకోవాలి.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల కేంద్ర మైన విడపనకల్లులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మ హిళలు ఖాళీబిందెలతో రోడ్డుకి ఆందోళ న చేపట్టారు. విడపనకల్లులో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని సమస్య ను పరి ష్కరించాలని ఎన్నిసార్లు అధికారు లు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నీటి సమస్య మాత్రం పరిష్కారం కాలేదని మహిళలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆందోళన కు నాయకత్వం వహించిన సీపీఐ జిల్లా నాయకులు చెన్న రాయుడు మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే విడపనకల్లులో నీటిసమస్య ఏర్పడిందని ఆరోపిం చారు. కొన్నిరోజులుగా ప్రజలు తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ అధి కారులు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. నీటి సమస్యను పరిష్కరించే అంతవరకు కూడా ఆందోళన విరమించబోమని బళ్లారి-అనంతపురం రోడ్డుపై బైఠాయించారు. పెద్దఎత్తున వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్ప డడంతో హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకున్నారు.సీపీఐ నాయకులు చెన్నా రాయుడును బలవంతంగా పక్కకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. సమస్య పరిష్క రించినప్పుడే ఆందోళన విరమిస్తామని ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అక్కడికి రెవెన్యూ, ఎంపీడీవో,ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చేరుకొని నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఆందోళన విరమించాలని హామీ ఇవ్వడంతో వారు ఆందో ళన విరమించారు.

సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే ఉపాధి కల్పన

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: సాంకేతికతను అందిపుచ్చు కుంటూనే కల్పన ఉజ్వల భ విష్యత్తు ఉంటుందని జవ హర్లాల్‌నెహ్రూ సాంకేతిక వి శ్వవిద్యాలయం ఇన్చార్జ్ వీసీ ఆచార్య సుదర్శన్‌రావు పేర్కొ న్నారు. అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొద టి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సును జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వీసీ మాట్లా డుతూ ఉన్నత ప్రమాణాలలో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల అగ్రగామిగా నిలిచిందన్నారు.విద్యార్థుల భవితకు భరోసాగా నైపు ణ్యాభివృద్ధి శిక్షణ, పరిశోధన పరికరాలు, వినూత్న ఆవిష్కరణలు, పారిశ్రామిక ఉపాధి నియామకాలు, డిజిటల్ లైబ్రరీ చేపట్టార న్నారు.యూజీసీఅటానమస్ సాధించే కళాశాలలో చేరారని పేర్కొ న్నారు.కళాశాల చైర్మన్ మాట్లాడుతూ కళాశాలను ఎంపిక చేసు కున్న ప్రతి విద్యార్థుల కలల స్వప్నాన్ని నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. పారిశ్రామిక కంపెనీల అనుసంధానంతో ఇం టర్న్‌షిప్ శిక్షణతో పుస్తకాలలోని సాధించిన పట్టుతోపాటు వాస్తవిక పరిశోదాత్మక అధ్యయనం విద్యార్థులకు అందిస్తూ ఉన్నామన్నా రు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.రమేష్‌నాయుడు, ప్రిన్సి పల్ డా.రామమూర్తి, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఎం సురేంద్ర నాయుడు,సి.రాజేశ్వరి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.